ప్రజాశక్తి

సోమవారం 18 డిసెంబర్ 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా కూర్చున్న చిన్నారులు



జగన్ మావయ్యా.. మా టీచర్ల జీతం పెంచరూ..

అంగన్‌వాడీలకు మద్దతుగా చిన్నారుల వేడుకోలు - ఆరో రోజుకు చేరిన సమ్మె

వార్త 8లో..

అభయహస్తం నిధులు దోచుకున్న జగన్

- ఎల్‌జి పాలిమర్స్ బాధితులపై నిర్లక్ష్యమేలా..
- యువగళం పాదయాత్రలో లోకేష్
- విశాఖ నగరంలోకి ప్రవేశం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, పరవాడ విలేకరి

అభయహస్తం నిధులను సిఎం జగన్ దోచుకున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అనకాపల్లి జిల్లాలో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆదివారానికి ఏడు రోజులు పూర్తి చేసుకుంది. అనంతరం విశాఖ నగరంలోకి ప్రవేశించింది. శనివారం రాత్రి ఆయన బసచేసిన తోటాడ నుంచి ఆదివారం ఉదయం పాదయాత్ర ప్రారంభించారు. పెందుర్తి నియోజకవర్గంలోకి ప్రవేశించిన లోకేష్‌కు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. హారతి ఇస్తూ నీరాజనాలు పట్టారు. రోడ్డుకు ఇరువైపులా పార్టీ కార్యకర్తలు పూలు జల్లారు. పరవాడ మార్కెట్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని లోకేష్ ఆవిష్కరించారు. గొర్లెవానిపాలెం జిజె కాలేజీ వద్ద బోనంగి, లెమర్తి, తాడి, తానాం యువకులు ఆయనకు సంఘీభావం తెలిపారు.

యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్‌కు పలువురు వేర్వేరు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. తోటాడ, సిరసపల్లి, వెంకటాపురం, పరవాడ మహిళలు, ఎల్‌జి పాలిమర్స్ బాధితులు, నిరుద్యోగులు వినతిపత్రాలు అందజేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు. పన్నులు పెంచి మౌలిక సదుపాయాలను గాలికొదిలేశారని అన్నారు. జగన్ పాలనలో అధ్వాన్నంగా తయారైన రోడ్లను పునరుద్ధరి మిగతా 2లో..



ప్రజలకు అభివాదం చేస్తూ సాగుతున్న లోకేష్

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రభుత్వ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలను, కలలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పిలుపునిచ్చారు. సుదూర ప్రాంతాల నుండి ఉన్నత విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత వసతి సదుపాయాలను అందించాలనే సంకల్పంతో జిల్లాలోని అన్ని వసతి గృహాలను అధునాతన రీతిలో తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. ఇసుక తోట వద్దగల ప్రభుత్వ మిగతా 2లో..

ఆర్‌టిసి బహుళ వినియోగ భవనానికి మోక్షం

వార్త 2లో..

శోభన్‌బాబు కాంస్య విగ్రహం ఆవిష్కరణ

వార్త 2లో..

ఉక్కు' దీక్షలకు పెన్షనర్ల మద్దతు

వార్త 2లో..



మహాసభలో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్, వేదికపై నాయుడు, పల్లవి తదితరులు

నూతన విద్యా విధానంతో తీవ్ర నష్టం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్రం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానంతో తీవ్ర నష్టం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ అన్నారు. సంఘం విశాఖ జిల్లా 35వ మహాసభ ఆదివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. సభ ప్రారంభ సూచికగా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఉన్న జెండాను ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రసన్న కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు అంతా పోరాటాల కాలమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకుంటున్న విధానాలు విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మిగతా 2లో..

కొత్త సాఫ్ట్‌వేర్‌తో ప్రజలకే మేలు !

- రిజిస్ట్రేషన్ లక్ష్యాల సాధనలో గ్రోత్‌రేట్ 17 శాతం
- 2023-24 లక్ష్యం రూ.1307 కోట్లు
- ఈ ఏడాది నవంబర్ నాటికి రూ.837 కోట్లు వసూలు
- 'ప్రజాశక్తి'తో విశాఖ జిల్లా రిజిస్ట్రార్ ఎం.సృజన వెల్లడి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖలో ప్రభుత్వం తీసుకొచ్చిన 2.2 రిజిస్ట్రేషన్లలో నూతన సాఫ్ట్ వేర్ వ్యవస్థ సింగిల్ విండో సిస్టంగా ప్రజాదృష్టితో రూపొందించబడింది. డిపార్టుమెంట్ కంటే ప్రజలకే ఈ న్యూవెర్షన్ సాఫ్ట్‌వేర్ వల్ల రానున్న కాలంలో మేలు జరుగుతుంది' అని విశాఖ జిల్లా రిజిస్ట్రార్ (డిఆర్) ఎం.సృజన అన్నారు. బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లోనే ప్రజలకు సేవలందించే సింగిల్ విండో యంత్రాంగాన్ని రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. అమలు చేస్తున్న కొత్త రోజుల్లో కొన్ని సాఫ్ట్ వేర్, ఇతర అంశాలు సమస్యలుగా కనిపించినా తర్వాత నెమ్మదిగా పరిష్కారమైనట్టు తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆమె మాట్లాడుతూ పలు వివరాలు వెల్లడించారు. అవి ఆమె మాటల్లోనే..



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సేవలు ఎలా ఉన్నాయి ?

విశాఖ జిల్లాలో 9 ఎస్‌ఆర్‌ఒలున్నాయి. 2022 జూన్‌లో రెవెన్యూ రివిజన్ జరిగింది. మార్కెట్ విలువను బట్టి భూముల ధరలు ఏరియాలను బట్టి పెంచడం వల్ల ఆదాయం రిజిస్ట్రేషన్ శాఖకు పెరిగింది. రెవెన్యూ కలెక్షన్స్‌లో 17 శాతం రెవెన్యూ ఈ ఆర్థిక సంవత్సరంలో అదనంగా కనిపించింది. జిల్లాలో 20 నుంచి మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి..

అభయహస్తం నిధులు దోచుకున్న జగన్

స్తామన్నారు. అనకాపల్లి వయా తోటాడ, పరవాడ మీదుగా వెళ్లే రహదారిని విస్తరించి ప్రజల కష్టాలు తీరుస్తామన్నారు. ఎల్‌జి పాలిమర్స్ బాధిత గ్రామాలకు ఇచ్చిన హామీలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభావిత గ్రామాల ప్రజలందరికీ హెల్త్ కార్డులిచ్చి వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణహిత, కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. నాలుగున్నరేళ్లలో సగటున రోజుకు ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మహిళలు దాచుకున్న రూ.2,500 కోట్ల అభయహస్తం డబ్బును జగన్ దోచుకున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామని, డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేస్తామని అన్నారు. కాపు రిజర్వేషన్ల విషయంలో గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామన్నారు. కాపులకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. పరవాడ ఫార్మాసిటీ కారణంగా భూగర్భ జలాలు కలుషితం కాకుండా ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని అన్నారు.

కొత్త సాఫ్ట్‌వేర్‌తో ప్రజలకే మేలు !

25 ఆథరైజ్డ్ కలెక్షన్ సెంటర్ల నుంచి ప్రజలు ఎక్కడకు వెళ్లైనా ఇ-స్టాంపింగ్‌ను ఉపయోగించుకోవచ్చు.

న్యూ సాఫ్ట్‌వేర్ రిజిస్ట్రేషన్లను ఎలా సులభతరం చేసింది ?

ప్రజాదృష్టితో ప్రభుత్వం ఈ న్యూ వెర్షన్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. దీన్ని మోనటరింగ్ చేసేందుకు, సాంకేతిక సమస్యలు వచ్చిన గంటలో పరిష్కారం చేసేలాగ టెక్నికల్ టీంను రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సమస్య ఏమిటన్నది స్క్రీన్ షాట్ తీసి పంపితే 24 గంటల్లో ఇ-సైన్ లో సమస్యలేమున్నా పరిష్కారం అవుతున్నాయి. గతంలో మాదిరిగా చలానాను బ్యాంకు లేదా డాక్యుమెంట్ రైటర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఇప్పుడు ఉండదు. ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్ ప్రిపరేషన్ నుంచి స్లాట్ బుకింగ్ వరకూ ఉంటుంది. చలానా, నెట్-ఇ స్టాంపింగ్ అన్నీ న్యూ సాఫ్ట్‌వేర్‌లో అవుతున్నాయి. ప్రాపర్టీ ఎక్కడిదైనా, డాక్యుమెంట్ ఎక్కడ ఉన్నా, నివాసం వారు ఎక్కడున్నా ఆన్‌లైన్‌లో ఎస్ఆర్ఒ డాష్ బోర్డుకు చేరుతాయి.

ఇ - సైన్‌తో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీరేమంటారు?

జిల్లాలో ఎక్కడా డాక్యుమెంట్ పెండింగ్ సమస్యలు లేవు. డేటా ఎంట్రీ సమయంలోనే అది ఏ సబ్ రిజిస్ట్రార్ పరిధిలోకి వెళ్లాలో గంటలో అక్కడికి వెళ్లిపోవడం 'సింగిల్ విండో సిస్టం'లో గొప్ప విషయం. ఇ సైన్ వ్యవస్థ కొత్తది. గతం నుంచీ మీ సేవలో కూడా డిజిటల్ సైన్ జరుగుతోంది.

నూతన విద్యా విధానంతో తీవ్ర నష్టం

ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం విద్యను కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ దిశగా తీసుకెళ్తోందని అన్నారు. ఈ విద్యా విధానాన్ని ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తోందని తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విద్యార్థులను దోచుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినా విద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడం దారుణమన్నారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా రాము, ఎల్‌జె.నాయుడు

ఈ మహాసభలో 23 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బి.రాము, ఎల్‌జె.నాయుడు ఎన్నికయ్యారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి సౌహార్ద్ర సందేశమిచ్చారు.

తీర్మానాలు

విశాఖ జిల్లాలోని గాజువాక, పెందుర్తి, కంచరపాలెం ప్రాంతాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని మహాసభ తీర్మానించింది. సంక్షేమ హాస్టళ్ల పనితీరును మెరుగుపరచాలని, శిథిలమైన హాస్టల్లో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని, హాస్టళ్లకు కొత్త భవనాలను నిర్మించాలని కోరింది. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని తీర్మానించారు. సభలో సంఘం జిల్లా నాయకులు పల్లవి, మణి పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహం పున్ణ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అందించిన రూ.29 లక్షల సిఎస్ఆర్ నిధులతో ఈ వసతి గృహ పున్ణ నిర్మాణ పనులను చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే సిఎస్ఆర్ నిధులతో భీమిలి ప్రాంతంలోని వసతి గృహాలను కూడా ఆధునీకరించినట్టు తెలిపారు. ఇవేకాకుండా జిల్లాలో బిసి, ఎస్‌సి, గిరిజన సంక్షేమ వసతి గృహాలు చాలా ఉన్నాయని, వాటన్నింటినీ దశల వారీగా సిఎస్ఆర్ నిధులతో ఆధునీకరణ చేస్తామని తెలిపారు. నాడు - నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని వెల్లడించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి కె.శ్రీదేవి, సమగ్ర శిక్ష ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ డివి.నర్సింహారావు, సహాయ బిసి సంక్షేమ అధికారులు ఎస్.వసంతకుమారి, బివి.రమణ, ఐ.జ్యోతీశ్రీ పాల్గొన్నారు.

వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిషేక్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బత్తుల నిషేక్‌ను వైసిపి అధిష్టానం నియమించింది. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి సంఘం నాయకులు కళ్యాణ్, మోహన్, కర్నేటి సాయికృష్ణ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్‌టిసి బహుళ వినియోగ భవనానికి మోక్షం

నైపుణ్యాభివృద్ధి కేంద్రం కోసం సిద్ధం చేస్తున్నట్టు ప్రచారం


సిద్ధమైన భవనం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ద్వారకానగర్‌లో ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న బహుళ వినియోగ భవనానికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. దాదాపు మూడు దశాబ్దాలుగా నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరిన ఈ భవనాన్ని ఇటీవల పునర్నిర్మాణం చేశారు. ఎంతో విశాలమైన ఈ భవనంలో సుమారు 50 వరకు గదులు ఉన్నాయి. గతంలో ఈ భవనంలో జిల్లా సమాచార శాఖ కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల కార్యాలయాలు ఉండేవి. ఈ భవనానికి దక్షిణం వైపున ఫ్లై ఓవర్ వైపు రోడ్డునానుకొని ఆర్‌టిసి పలు వాణిజ్య దుకాణాలను నిర్మించింది. లలిత జ్యువెలరీ వంటి అనేక షాపులు ఇక్కడ ఏర్పడ్డాయి. ఇవి రావడంతో బహుళ వినియోగ భవనంలో ఉండే కార్యాలయాలకు, ఇతర సంస్థలకు పార్కింగ్ వంటి సమస్యలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి ఒక్కొక్కటీ బయటకు వెళ్లాయి. దీంతో భవనం పూర్తిగా ఖాళీ అయింది. తిరిగి ఈ భవనంలోకి వచ్చేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. ఒక ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థ ఈ భవనంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసేందుకు ఆర్‌టిసితో ఒప్పందం కుదుర్చుకొని, అడ్వాన్సు ఇచ్చి, ఏ కారణం చేతనో మళ్లీ వెనక్కి తగ్గింది. ఈ పూర్వ రంగంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం వచ్చి ఇక్కడి నుంచే పరిపాలన సాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎలాగైనా ఈ ఏడాది చివరకు వస్తారన్న అంచనాతో అమరావతి, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఉన్న వివిధ రాష్ట్రస్థాయి కార్యాలయాలు, సంస్థలు విశాఖకు మారనున్నట్టు సమాచారం. అందులో భాగంగా ముడసర్లోవలో ఉన్న జివిఎంసికి చెందిన నాలుగు అంతస్తుల భవనాన్ని రాష్ట్రస్థాయి ప్రభుత్వ కార్యాలయం ఒకదానికి కేటాయించాలని అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. దీంతో ముడసర్లోవలోని ఆ భవనంలో ప్రస్తుతం నడుస్తున్న నైపుణ్య అభివద్ధి కేంద్రాన్ని అక్కడి నుంచి వేరే చోటుకు తరలించాలని నిర్ణయించారు.

ఈ కేంద్రం కోసం అనువైన భవనంగా ఆర్‌టిసి కాంప్లెక్స్‌లోని ఆర్‌టిసి సంస్థకు చెందిన భవనాన్ని కేటాయించాలని అధికారులు నిర్ణయించారు. అనుకున్న విధంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఇక్కడికి రావడం తథ్యమైతే మూడు దశాబ్దాలుగా నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరిన ఆర్‌టిసి కాంప్లెక్స్ భవనానికి మోక్షం లభించినట్లు అవుతుందని చెప్పవచ్చు.

యాదవ సామాజిక తరగతికి పెద్దపీట


మాట్లాడుతున్న మొల్లి అప్పారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గడచిన నాలుగున్నరేళ్లలో యాదవ సామాజిక తరగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని విశాఖ జిల్లా యాదవ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, ఎపిఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు అన్నారు. ఆదివారం ఉదయం 16వ వార్డులో గల ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో భాగంగా యాదవ సామాజిక వర్గంతో భేటీలో తమ పార్టీ గెలిస్తే యాదవ సామాజిక తరగతికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడిపి హయాంలో యాదవులకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో 28వ వార్డు వైసిపి ఇన్‌చార్జి పల్లా దుర్గారావు, జివిఎంసి 20వ వార్డు కార్పొరేటర్ ఎన్.లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పీతల గోవింద్ పాల్గొన్నారు.

శోభన్‌బాబు కాంస్య విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తెలుగు ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసి, కుటుంబ కథానాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన సినీ నటుడు శోభన్‌బాబు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం డాబా గార్డెన్స్‌లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌కు ఎదురుగా ఉన్న ప్రైవేటు స్థలంలో అట్టహాసంగా జరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన పలువురు శోభన్‌బాబు అభిమానుల నడుమ ఈ వేడుక సాగింది. విగ్రహ నిర్మాణ కమిటీ, విశాఖపట్నం శోభన్‌బాబు ఫ్యాన్స్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విగ్రహ స్థల దాత ఎ.సతీష్ కుమార్, విగ్రహ దాత జె.రామాంజనేయులు, రాశీ మూవీస్ అధినేత ఎం.నరసింహారావు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత వీరంతా శోభన్‌బాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఉక్కు' దీక్షలకు పెన్షనర్ల మద్దతు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)


విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న దీక్షలకు పెన్షనర్లు మద్దతు తెలిపారు. పెన్సనర్స్ డే సందర్భంగా ఆదివారం వైజాగ్ స్టీల్‌ప్లాంట్, సెయిల్, బిహెచ్‌పివి, హెచ్ఎస్ఎల్, డబ్ల్యుఎస్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థలలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులంతా దీక్షా శిబిరానికి తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగి దీనబంధు మాట్లాడుతూ పెన్షనర్లు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని బలంగా ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ఉక్కు పోరాటానికి అన్ని విధాలా సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 1039వ రోజు దీక్షలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు, శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

990వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు ఆదివారానికి 990వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.తిరుపతిరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను భేషరతుగా విరమించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను కూడా నిలిపివేయాలని డిమాండ్ చేశారు

గాజువాక వైసిపిలో గ్రూపుల గోల!

- సమన్వయకర్త మార్పుతో అయోమయంలో కేడర్
- ఎటూ వెళ్లలేని స్థితిలో నేతలు, కార్యకర్తలు అవస్థలు



ప్రజాశక్తి -గాజువాక: గాజువాక నియోజకవర్గంలో వైసిపిలో వర్గపోరు తీవ్రమైందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్పు వంటి చర్యలతో నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు ఎటుపోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు దేవన్ రెడ్డి నాలుగున్నరేళ్లపాటు గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల ఐ ప్యాక్ టీం చేసిన సర్వేలో ప్రతికూలత వ్యక్తమై, దేవన్‌రెడ్డి కాదని, వేరే వ్యక్తికి ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇవ్వాలని సూచించినట్లు సమాచారం బయటకు పొక్కడం, ఇంతలో దేవన్‌రెడ్డి పార్టీకి, ఇన్‌ఛార్జి బాధ్యతలకు రాజీనామా చేసినట్లు వార్తలు వెలువడడం, ఆ వెంటనే తాడేపల్లి కేంద్రంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జిని మార్పుచేసి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకుటి చందుకు సమన్వయకర్త బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ప్రకటించడం వంటి పరిమాణాలు చకచకా జరిగిపోయాయి, తర్వాత ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి సమక్షంలో తాము పార్టీ మారడం లేదని నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి ప్రకటించినప్పటికీ, అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది.

అంతవరకు ఒక ఎత్తయితే, నియోజకవర్గ సమన్వయకర్త మార్పుతో గాజువాక వైసిపి రెండు వర్గాలుగా చీలిపోయింది. కొత్త సమన్వయకర్త చందు నిర్వహించిన కార్యక్రమాలకు వెళ్లాలంటే కార్పొరేటర్లు, కేడర్ వెనకడుగు వేస్తున్నారు. ఎమ్మెల్యే నాగిరెడ్డికి మరో మూడేళ్ల పదవీకాలం ఉండడంతో చివర్లో ఆయనతో చెడ్డయిపోవడం ఎందుకని కొందరు, అయిష్టతతో మరికొందరు ఎటూవెళ్లలేని మీమాంసలో కొట్టుమిట్లాడుతున్నారు. ఎవరూ లేని సమయంలో గుట్టుగా వెళ్లి కొత్త సమన్వయకర్తను కొందరు కలిసొస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మరికొందరైతే మనకెందుకులే ఈ గొడవలంటూ అన్నింటికీ దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇక ఇలాంటి బాధ పడలేక 66వ వార్డు కార్పొరేటర్ ఇమ్రాన్ ఏకంగా హైదరాబాదుకు మకాం మార్చి, అన్ని సద్దుమణిగిన తర్వాతే తిరిగొద్దామని వెళ్లిపోయినట్లు సమాచారం. గాజువాక వైసిపిలో నెలకొన్న గ్రూపు వివాదాలు తేటతెల్లమైన నేపథ్యంలో ఒకవేళ చందుకు టిక్కెట్ ఖరారు చేస్తే నాగిరెడ్డి వర్గం ఎంతవరకు సహకరిస్తుందనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. ఇప్పటికే కాస్తా ప్రతికూల పరిస్థితులున్న నేపథ్యంలో తాజా గ్రూపు గొడవలతో గాజువాకలో వైసిపి ఏమేరకు నెట్టుకొస్తుందో? ఇక్కడి పరిస్థితులను చక్కబెట్టడానికి పార్టీ అధిష్టానం ఎటువంటి చర్యలు చేపడుతుందో, అవి ఏమేరకు సఫలీకృతమౌతాయో

నేడు కుసులవాడలో లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని కుసులవాడ గ్రామంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఈనెల 18న సోమవారం లక్ష దీపోత్సవం, భారీ అన్నసమారాధన నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా సోమవారం ఉదయం నుండి శివాలయంలో నిర్వహించనున్న లక్ష దీపోత్సవం, అన్నసమారాధనలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

క్రైస్తవ మిషనరీల సేవలపై సదస్సు

ప్రజాశక్తి-సీతమ్మధార :విద్యా, వైద్యం, వైజ్ఞానిక అంశాల్లో క్రైస్తవ మిషనరీల సేవలు ప్రశంసనీయమని ఆచార్య వి బాలమోహన్ దాస్ అన్నారు. ఆదివారం రేసువానిపాలెం, డాక్టర్ ఎల్ బుల్లయ్య కాలేజీ ఆవరణలోని గాందీసెంటర్ సెమినార్ హాల్‌లో బివి.ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా జాతి నిర్మాణంలో క్రైస్తవ మిషనరీల సేవలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సమావేశంలో చైర్మన్ నరవ ప్రకాశరావు, సిస్టర్ షకీల, కె.జ్యోతి, .పి.శైలజ, పి.శంకరరావు, డాక్టర్ కె.సత్యమూర్తి, బి.చిన్నారావు, డాక్టర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి మన్మథరావు దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారుకప్పసంబాన్ని ఆలింగనము చేసుకొని, బేడా మండపం ప్రదక్షిణం, స్వామి అంతరాలయం, గోదాదేవి సన్నిధిలోను గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, ఇఒ దుశ్శాలువాతో సత్కరించి, స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు.

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం వేకువజామున ఆలయ సిబ్బంది గంట కొట్టడం ద్వారా నెలగంటను ప్రారంభించారు. అనంతరం నెల రోజులపాటు పోసరాలను అర్చకులు చెప్పనున్నట్లు తెలిపారు.

ఐదో రోజుకు పగలపత్తు ఉత్సవాలు

ప్రజాశక్తి-సింహాచలం: అప్పన్న ఆలయంలో పగలపర్తి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు స్వామివారిని ఎక్కువగా మేల్కొల్పి, పలు ఆరాధన సేవలు నిర్వహించారు. స్వామిని ప్రత్యేక పల్లకిలో ఉంచి బేడా మండపం చుట్టూ తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలు

రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం

మహాజన సభలో వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణంరాజు



మాట్లాడుతున్న రామకృష్ణంరాజు

ప్రజాశక్తి- సీతమ్మధార: రాష్ట్రంలో ఉత్తర కోస్తాలోని ఉమ్మడి ఆరు జిల్లాల్లోనే ఉన్న మహారాజా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రత్యేక మహాజన సభలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆదివారం సీతమ్మధార క్షత్రియ సంక్షేమ సమితిలో నిర్వహించిన బ్యాంకు మహాజన సభలో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. రామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కష్ణ ఉమ్మడి జిల్లాల్లోనే అందుబాటులో ఉన్న బ్యాంకు సేవలను రాష్ట్రంలోని 26 జిల్లాలకు విస్తరించేలా బ్యాంకు మార్గదర్శకాలు(బైలా-3) సవరణ ప్రతిపాదనలకు మహాజనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. 24ఏళ్ల క్రితం ద్వారకానగర్‌లో ప్రారంభించిన బ్యాంకును గాజువాక, బుచ్చిరాజుపాలెం, మధురవాడ, ఎంవిపి కాలనీ, సుజాతనగర్, కాకినాడ భానుగుడి జంక్షన్ ఇలా ఏడు శాఖలు, నాలుగు ఎటిఎంలు, 10 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, ఆరుగురు బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు, లీగల్ అడ్వైజర్లు, ఆడిట్ సలహాదారులు, 75 మంది సిబ్బందితో అభివృద్ధి పథంలో సాగుతోందన్నారు. 2017లో టైర్-2బ్యాంకుగా ఉన్న మహారాజా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.257.57 కోట్లు డిపాజిట్లు, రూ.176.61 కోట్లు రుణాలు కలిగి ఉన్నామన్నారు. వచ్చే ఫిబ్రవరి, మార్చిలో కూర్మన్నపాలెంలో నూతన శాఖను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు జి. బంగార్‌రాజు, ఎంవిఎస్‌జెడ్ ఎస్ఆర్‌కె.వర్మలను సత్కరించారు. బ్యాంకు జనరల్ మేనేజర్ ఎస్ఎస్. సత్యనారాయణ, 250మంది సభ్యులు పాల్గొన్నారు.

13వ వార్డులో గడపగడపకూ..

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆరిలోవ కాలనీ, విష్ణుపురి కాలనీ, వెర్నిదుర్గానగర్, సిద్దార్థనగర్‌లో నిర్వహించిన పాదయాత్రకు వైసిపి సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి జరగాలన్నా తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. ఎన్నికల పరిశీలకులు మొల్లి ప్పారావు, మత్స్యకార డైరెక్టర్ విజయచంద్ర, నాయకులు కెల్ల సత్యనారాయణ, శిరీషపాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎంపి ఎంవివి

అభివృద్ధి, సంక్షేమంపై ఇంటింటా ప్రచారం



టి నగరపాలెంలో ఇంటింటా ప్రచారంలో ఎంపిపి

ప్రజాశక్తి- తగరపువలస : భీమిలి మండలం, టి నగరపాలెంలో 'ఎపికి జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా వైసిపి పాలనలో పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ వివరాలతో బ్రోచర్లను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఎంపిపి డివిఎస్ఎన్ రాజు (వాసురాజు), సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, ఎంపిటిసిలు పల్లా నీలిమ, చెల్లూరి.నగేష్‌బాబు, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను, పార్టీ నాయకులు చంద్రశేఖర్, సన్యాసిరావు , దుంపల ప్రభాకర్ పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, తాళ్ళవలసలో ఉన్న నారాయణ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి శని వారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం..

శ్రీకాకుళం జిల్లా, చౌడుపల్లి గ్రామానికి చెందిన అలుమూరి శశికిరణ్ (13), తాళ్లవలస నారాయణ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. అయితే శనివారం అతను ఉంటున్న హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్, సిబ్బందితో కలిసి గదికి వెళ్లి చూడగా, ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉండడం చూసి, వెంటనే సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలిసిహెచ్‌సికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.హరీష్ తెలిపారు.

24 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-రోలుగుంట: ముందుగా అందిన సమాచారం మేరకు ఎం.కొత్తపట్నం గ్రామం మరిడిమాంబ ఆలయం వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో రెండు బైక్‌లపై తీసుకెళ్తున్న పది కిలోల గంజాయిని పట్టుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని ఎస్ఐ సురేష్ తెలిపారు. నిందితుల నుంచి రూ.15వేల నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం శివారు నెల్లిమెట్ట జంక్షన్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో బైక్‌పై గంజాయి తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సిఐ శ్రీనివాస్ తెలిపారు. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. విచారణ అనంతరం ఇదే కేసులో ప్రమేయమున్న మరో ఇద్దరి అరెస్ట్ చేసి, నాలుగు సెల్‌ఫోన్లు, స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ 50వేలు ఉంటుందన్నారు. దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ చంద్రశేఖర్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై కళాజాతా



బుర్రకథను ప్రదర్శిస్తున్న కళాకారులు

ప్రజాశక్తి- వేపగుంట : జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలలో భాగంగా ఆదివారం పెందుర్తి మండలం చింతలఅగ్రహారం గ్రామంలో ఎపిఇపిడిసిఎల్ మూడో జోన్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఎస్. అప్పన్నబాబు, గ్రామపెద్దలు, ప్రజల సమక్షంలో కరెంట్ ఆదాపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ పెందుర్తి డిఇఇ డివి.రమణమూర్తి, వేపగుంట ఎఇఇ, సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్ అవసరాలను విద్యుత్, ఇతర ఇంధన వనరులను పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై బుర్రకథలు, గేయాలు, నృత్యాలు రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయంలో జరిగే ప్రతిష్టాత్మక ఉత్సవాల్లో ఒకటైన వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లను ఆదివారం ఆర్‌డిఒ భాస్కరరెడ్డి, తహశీల్దార్ రమణయ్య ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్, ఇతర ఏర్పాట్లపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. క్యూలైన్ నుంచి భక్తులకు స్వామి దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలని ఇఒ ఆదేశించారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఇఒ

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

హక్కుల సాధనకు పెన్షనర్లంతా ఐక్యంగా పోరాడాలని పలు ప్రభుత్వరంగ సంస్థల్లో రిటైరైన పెన్షనర్లు నిర్ణయించారు. ఆదివారం పెన్షనర్ల డేను హిందుస్థాన్ షిప్‌యార్డు, రైల్వేస్, చిట్టివలస జ్యూట్‌మిల్లు వంటి సంస్థలకు చెందిన పెన్షనర్లు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వాలు, పాలకులు తమ పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

-(ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)

విశాఖ కలెక్టరేట్ : 2020 జనవరి నుంచి నిలిపివేసిన 18 నెలల డిఆర్‌ను ప్రధాని మోడీ మంజూరు చేయాలని రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లపు కొండలరావు, వేగి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రైల్వే న్యూ కాలనీ సుబ్బలక్ష్మి నగర్‌లోని కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పెన్షనర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఆదాయపు పన్ను సెక్షన్ 80 సిఐటి యాక్ట్ ప్రకారం ట్యాక్స్ నుంచి మినహాయించాలన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యాన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎస్‌బిఐ దొండపర్తి చీఫ్ మేనేజర్ బికె.మహాపాత్రో, రిటైర్డ్ సీనియర్ డిఎఫ్‌ఎండి ఆనంద్, వివి.రమణారావు, బి.దుర్గాప్రసాద్, పి.భగవతి, కె.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

గరిష్ట పింఛనుకు ఉద్యమాన్ని కొనసాగిద్దాం

మాధవధార : గరిష్ట పింఛను సాధనకు పెన్షనర్లంతా ఉద్యమాన్ని మరింత ముందుకు



మాధవధారలో పాల్గొన్న నాయకులు

తీసుకెళ్తామని ఇపిఎఫ్95 పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సుధాకరరావు పిలుపునిచ్చారు. ఆదివారం మురళీనగర్ వాకర్స్ పార్కులో హిందుస్థాన్ షిప్‌యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బూసి ప్రసాదరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 70వేల మంది ఇపిఎఫ్ 95 పెన్షనర్లు సుప్రీంకోర్టులో సుదీర్ఘ కాలంగా చేస్తున్న న్యాయపోరాట వివరాలను వివరించారు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పి సూర్యనారాయణ, కోశాధికారి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు కరుణాకర్, కె సూర్యచంద్రరావు, పివి.గోపాలరావు పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యఉద్యమం

వేపగుంట : రైల్వే పెన్షనర్ల సమస్య పరిష్కారం, డిమాండ్ల సాధనకు ఐక్యపోరాటం చేయాల్సిన అవసరం ఉందని పెన్షనర్ల అసోసియేషన్ కార్యదర్శి జివి.రమణరావు పిలుపునిచ్చారు. ఆదివారం వేపగుంట, పద్మావతినగర్ వాసుదేవ ఫంక్షన్ హాల్‌లో సింహాచలం రైల్వే పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, కోవిడ్ విపత్కర సమయంలో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని, ప్రజలంతా ఇళ్లకే పరిమితమైన పరిస్థితుల్లో విశేష సేవలందించి, రిటైరైన తమకు 18నెలల డిఎ, డిఆర్ చెల్లింపులో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్స్‌ప్రెస్ రైళ్లలో పాస్‌ల ఎలిజిబిలిటీ రద్దు, కుదింపు, వందేభారత్ రైళ్లలో పాస్‌హోల్డర్లకు పది బెర్త్‌లే కేటాయింపు వంటి సమస్యలపై రైల్వే బోర్డ్‌కు అప్పీల్ చేస్తామన్నారు. ఉపాధ్యక్షులు ఎంఎస్.సాయిబాబు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సాహూ, నాగేశ్వరరావు,



భీమిలిలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్

ఎస్ఆర్‌కె. రాజు, బి.హెచ్. సత్యనారాయణ, బాబూరావు, ఎన్ఎంకె.రావు, వేదుల నరసింగరావు పాల్గొన్నారు. జి. రామారావు వందన సమర్పణ చేశారు.

పోరాటాల ద్వారానే హక్కుల సాధన

తగరపువలస : హక్కుల సాధనకు పెన్షనర్లంతా ఐక్యంగా పోరాడాలని పింఛనుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం చిట్టివలస జ్యూట్‌మిల్లు కల్యాణ మండపంలో చిట్టివలస ప్రాంత ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన పెన్షనర్ల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ, కనీస పింఛను రూ.9 వేలకు పెంచాలని,ఇఎస్ఐ ద్వారా వైద్య సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం స్థానిక అధ్యక్షులు అల్లు బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్.అప్పలనాయుడు, డి బాబాజీ, ఎఐటియుసి నాయకులు కొండపు ఈశ్వరరావు, ఎం.వీర్రాజు, టిఎన్‌టియుసి నాయకులు ఎంవి. గురుమూర్తి పాల్గొన్నారు. పెన్షనర్ల సమస్యలపై ఈ నెల 20న స్థానికంగా రాస్తారోకో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



వార్షికోత్సవంలో విద్యార్థుల నృత్యప్రదర్శన

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, సింగనబంద ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ 15వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక, నృత్యప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవం సందర్భంగా కళాకృతి పేరిట భారతీయ కళా సంస్కృతులు, సంప్రదాయాలను తెలిపేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. జానపద, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆలోచింపజేశాయి. వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ మురళి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి అంశంపైనా అవగాహన పెంచుకోవాలని సూచించారు. జీవితం ఎంతో అనుభవాన్ని నేర్పుతుందన్నారు. డాక్టర్ అబ్రహం మాట్లాడుతూ, విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ శైలా భమిడిపాటి మాట్లాడుతూ, ఉన్నతవిద్యతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందిస్తున్నట్లు వివరించారు

'బాబు ష్యూరిటీ'పై ప్రచారం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఆరిలోవ : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని 12వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు, పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు అన్నారు.. ఆదివారం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు వార్డు పరిధిలోని దుర్గానగర్, నెహ్రూనగర్ ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీలో భాగంగా టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచి పెట్టారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలారావు, తిమోతి, ఫణీంద్రనాయుడు, జయరాం పాల్గొన్నారు.

వైద్యరంగంలో నిరంతర పరిశోధనలు



రాజగోపాల్‌ను సత్కరిస్తున్న ఎన్ఆర్ఐ కాలేజీ డీన్ డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి -తగరపువలస : వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, పరిస్థితులకు అనుగుణంగా నిరంతరం పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ శస్త్రచికిత్స వైద్య నిపుణులు, పుస్తక రచయిత ప్రొఫెసర్ రాజగోపాల్ షెనాయ్ అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక సంగివలస ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో వైద్యరంగంలో వస్తున్న మార్పులపై నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ, వైద్యపరమైన అంశాలపై నిరంతరం అధ్యయనం అవసరమని వైద్య విద్యార్థులకు సూచించారు. సదస్సులో కళాశాల డీన్ డాక్టర్ పివి సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి , ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో ముఖ్య అతిథి రాజగోపాల్ షెనాయ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు

ఆగస్టు వరకు జిప్సా కార్యవర్గం కొనసాగింపు

ప్రజాశక్తి -గాజువాక : .గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంఘం (జిప్సా) ప్రస్తుత కార్యవర్గ కాలపరిమితి ఈనెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ, దాన్ని వచ్చే ఆగస్టు వరకు కొనసాగించాలని జిప్సా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఆదివారం పాతగాజువాక యశోద విద్యానికేతన్ స్కూల్‌లో జిప్సా అధ్యక్షులు పాలవలస భాస్కరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రస్తుత జిప్సా కార్యవర్గ రెండేళ్ల కాలపరిమితి ముగిసినప్పటికీ, వచ్చే ఏడాది ఆగస్టులో ఎన్నికలు నిర్వహించాలన్న సభ్యుల ఏకాభిప్రాయం మేరకు అప్పటివరకు ప్రసుత్త కార్యవర్గం కొనసాగుతుందన్నారు .ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రెన్యువల్‌కు సమస్యలు, వాటి పరిష్కారాలు సభ్యులకు వివరించారు జిప్సా, రాష్ట్ర అప్సాతో అనుసంధానమైన దృష్ట్యా, వచ్చేనెలలో ఉమ్మడిగా రెండు సంఘాల సభ్యులతో విహార యాత్ర నిర్వహిస్తున్నట్లు



మాట్లాడుతున్న జిప్సా అధ్యక్షుడు భాస్కరరావు

వెల్లడించారు. సమావేశంలో జిప్సా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు శోభన్‌బాబు, సలహాదారు ఎం.జగ్గారావు, మురళీ, జగన్, పరశురాం,వాసుదేవరావు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ 70మంది వరకు పాల్గొన్నారు.

యువగళం సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న అప్పలరాజు

ప్రజాశక్తి -ఆనందపురం : టిడిపి, జనసేన బలోపేతం, రానున్న ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రెండు పార్టీల శ్రేణులు సైనికుల్లా కష్టపడాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం జనసేన పార్టీ రూరల్ కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 20న పోలిపల్లిలో యువగళం సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి మూర్తి, ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కృష్ణ, కార్యదర్శులు డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, నరసింగరావు, ఆల్తిరాజు, సురేష్, రాంపల్లి సురేష్, టి.అప్పలరాజు పాల్గొన్నారు

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- ఆనందపురం : శొంఠ్యాం ఫీడర్ విద్యుత్ లైన్ నిర్వహణ, మరమ్మతులను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 18న సోమవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు స్థానిక విద్యుత్ శాఖ ఎఇ సురేష్‌కుమార్ తెలిపారు. గండిగుండం, రామవరం, జిఎస్. అగ్రహారం, మామిడిలోవ తదితర ప్రాంతాలకు విద్యుత్ ఉండదని, గృహ వాణిజ్య, వ్యవసాయ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

హిందీ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం విద్యార్థులకు ఉచితంగా హిందీ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి తన సొంత నిధులతో సమకూర్చిన హిందీ పుస్తకాలను ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రేమీమండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు పాల్గొన్నారు

స్పెషలిస్ట్ దంత వైద్యసేవలకు 'స్మైల్ కేర్'

ప్రజాశక్తి- విశాఖపట్నం : గోపాలపట్నం స్మైల్ కేర్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు 20ఏళ్లుగా విశ్వసనీయమైన సూపర్ స్పెషాలిటీ దంత వైద్యసేవలు అందిస్తున్నామని స్మైల్ కేర్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, స్మైల్ కేర్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ శివనాగేందర్ రెడ్డి అన్నారు. ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడుతూ, తమ ఆసుపత్రిలో పిప్పి పన్ను, సర్జరీతో జ్ఞాన దంతం తీయడం, అల్ట్రా సోనింగ్స్ స్కేలింగ్, స్కేలింగ్, క్యూరా టాజ్, జిఐసి ఫిల్లింగ్, లైట్ క్యూర్ కాంపోజిట్ ఫిల్లింగ్, రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, లైట్ క్యూర్ కాంపోజిట్ వినీర్, ఫ్లాప్ సర్జరీ (బోన్ గ్రాఫ్టుతో కలిసి, లేకుండా), పిఎఫ్ఎం క్రౌన్ వన్ యూనిట్, మెటల్ క్రౌన్ 1 యూనిట్, జిర్ కొనియా క్రౌన్ 1 యూనిట్, ఆర్‌పిడి 1 యూనిట్, కంప్లీట్ డెంటల్, ఆర్థోడొంటిక్ ట్రీట్‌మెంట్, రేడియో వీజియో గ్రాఫ్ (డిజిటల్ ఎక్సరే), పెరియాపైకల్ సర్జరీ బీజింగ్(1సైకిల్), డెంటల్ ఇంప్లాంట్ వంటి పలు దంత వైద్యసేవలను ఇతర ఆసుపత్రుల కంటే తక్కువ ధరలకు అందిస్తున్నామన్నారు.



డాక్టర్ శివనాగేందర్‌రెడ్డి

అలాగే స్మైల్ కేర్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం, రక్తదాన శిబిరాల నిర్వహణతోపాటు పలు సేవా కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. ఫౌండేషన్ ద్వారా తాను చేసిన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ చైర్మన్ బాధ్యతలను నిర్వహిస్తున్నానన్నారు. ప్రతినెలా రెండు, మూడేసి రక్తదాన శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలను తమ ఫౌండేషన్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం, పలు ప్రైవేట్ కంపెనీలు అవార్డులు, రివార్డులు, ప్రశంసాపత్రాలను అందించాయని, అవి తన బాధ్యతను మరింత పెంచాయని డాక్టర్ శివనాగేందర్‌రెడ్డి అన్నారు.

శ్రామిక మహిళా ఉద్యమ నిర్మాత శారద

వర్ధంతి సభల్లో వక్తలు



శారదా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

శ్రామిక మహిళా ఉద్యమ నిర్మాత డి.శారద అని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ పి.మణి, శారదతో పనిచేసిన సీనియర్ నాయకులు జివిఎన్.చలపతి, పోలేశ్వరరావు కొనియాడారు. ఆదివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో శారద వర్ధంతి సభ జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి చలపతి, మణి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్‌కు మొట్టమొదట యూనియన్ పెట్టి వారి సమస్యల పరిష్కారానికి శారద ఎనలేని కృషి చేసారన్నారు. ఆమె విశాఖ డెయిరీలో ఉద్యోగం చేసుకుంటూ అందులో పనిచేసే ఉద్యోగుల సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. విశాఖ ఏజెన్సీలో కాఫీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో ఉంచి పరిష్కారానికి మార్గం చూపారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మంచినీరు, విద్యా వైద్యం అందే విధంగా కృషి చేశారన్నారు. ఆమె మరణం తర్వాత శారద ట్రస్ట్ పేరుతో ఏజెన్సీలో 38 గ్రామాలకు పైపులైన్ ద్వారా గ్రావిటీ నీళ్లు 24 గంటలూ అందించే విధంగా ఇంటింటికీ పైపులు వేశారన్నారు. అరకులో గిరిజన విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు స్కూలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు, గణేష్, కె.నర్సింగరావు, ఐద్వా సీనియర్ నాయకులు బేగం పాల్గొన్నారు.

కంచరపాలెంలోని బొట్టా నరసింగరావు భవనంలో శారద వర్ధంతి సభ జరిగింది. శారద చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, కె.అనురాధ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో మహిళా ఉద్యమాన్ని, శ్రామిక మహిళా ఉద్యమాన్ని నిర్మించడంలో శారద కీలకపాత్ర పోషించారన్నారు. ఆమె పేరుతో డి.శారద ఉచిత న్యాయ సలహా కేంద్రం కంచరపాలెం, గాజువాక ప్రాంతాలలో నడుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సలహా కేంద్రం బాధ్యులు కె.అనురాధ, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.సింహాచలం, ఒ.అప్పారావు, పి.శారద పాల్గొన్నారు.



అనకాపల్లిలో..

అనకాపల్లి : కార్మిక, మహిళా ఉద్యమ నాయకురాలు డి.శారద 19 వర్ధంతి సభ ఆదివారం స్థానిక దొడ్డి రాము నాయుడు కార్మిక, కర్షక భవనంలో సిఐటియు నాయకులు గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ముందుగా శారద చిత్రపటానికి రైతు సంఘం జిల్లా కోశాధికారి జి.నాయనబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు మాట్లాడుతూ శారద విద్యార్థి దశలోనే ఉద్యమాల్లోకి వచ్చి అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో శ్రామిక మహిళా ఉద్యమ, మహిళా ఉద్యమ నిర్మాణానికి ఆమె విశేష కృషి చేశారని గుర్తు చేశారు. విశాఖ డెయిరీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శిగా డెయిరీ కార్మికుల సమస్యలపై పోరాటాలు నడిపారని, గిరిజన ప్రాంతంలో అంగన్వాడీ, హెచ్ఎన్‌టిసి కార్మికుల సంఘాలను నిర్మించారని, చివరి వరకు కార్మిక సమస్యల పరిష్కారం కోసం పని చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం సీఐటీయూ నాయకులు కె.ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కోశాధికారి కాళ్ళ తేలయ్యబాబు, అల్లు రాజు, పెంటకోట శ్రీనివాసరావు, కె.సుజాత, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కంచరపాలెంలో..

నర్సీపట్నం టౌన్ : సిఐటియు శ్రామిక నాయకురాలు డి.శారద వర్ధంతిని ఆదివారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శారదా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర నాయుకులు కె.త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ, అభ్యుదయ కుటుంబంలో పుట్టి ఆఖరిశ్వాస వరకూ ఆదర్శవంతమైన జీవితాన్ని శారదా గడిపారన్నారు. ఏనాడు హడావుడి లేకుండా జీవితాంతం పనిచేసిన కార్యకర్త శారదా ఎస్ఎఫ్ఐ, సిఐటియు, మహిళా సంఘం అభివృద్ధి కావటానికి అహర్నికలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఐద్వా జిల్లా ట్రేజరర్ కెవి.సూర్యప్రభ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట నాయకులు మణి, వరలక్ష్మి, కృష్ణవేణి, పరివేణి, ఆశా నాయకులు గజలక్ష్మీ పాల్గొన్నారు.



నర్సీపట్నంలో...



పొలంలోని వరి పనలను ఒడ్డుకు మోస్తున్న రైతులు

మేఘాలతో పరుగులు తీసిన రైతులు

- కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ప్రకృతి

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

ఈ ఏడాది వరి రైతుకు ప్రకృతి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. తీవ్ర వర్షాభావం వల్ల వరి పంటలు ఎండిపోగా, నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో సాగైన పంట ఇటీవల మిచౌంగ్ తుపాన్ కారణంగా వందల ఎకరాల్లో నీట మునిగిపోయి దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ తుపాన్ ఉందన్న ప్రచారం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఆదివారం మేఘాలు కమ్ముకోవడంతో వర్షాలు పడతాయని భావించిన రైతులు పొలాల్లో ఉన్న పంటను రక్షించుకునేందుకు పరుగులు తీశారు. మండలంలో పలు గ్రామంలో రైతుల అరకొరగా పండిన వరి పంటను కోసి పొలాల్లో విడిచిపెట్టారు. మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి, రాజాం, గున్నంపూడి, చిన్నప్పన్నపాలెం వడ్డాది తదితర గ్రామాల్లో వరి పంట పొలంలోనే ఉంది. ఆదివారం ఉదయం నుండి దట్టమైన మేఘాలు కొమ్ముకోవడంతో వర్షాలు పడే సూచనలు కనపడడంతో రైతుల తీవ్ర ఆందోళన గురయ్యారు. దీంతో రైతులు తెల్లవారుజాము నుండే పొలాలకు పరుగులు తీశారు. వడివడిగా వరి పనలను కుప్పలుగా పెట్టారు.

గిరిజన పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండల కేంద్రానికి సమీపంలోని టముకు గ్రామంలో గిరిజన పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన పాస్టర్ దావీదు అధ్యక్షతన జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య ప్రసంగికులు రెవ డాక్టర్ టైటస్ గొర్లె, గ్రేస్ టైటస్ గొర్ల క్రిస్మస్ శుభసందేశాన్ని అందించారు. ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మల్ కుమార్ (కిరణ్), దీవెనమ్మ దంపతులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దైవ సేవకులకు క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలతో పాటు దేవుని వాక్యముతో కూడిన ఫ్రేమ్స్ పాస్టర్స్ అందరికీ అందజేశారు. గ్రామంలో ఉన్న వితంతువులకు, పేదవాళ్లకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రెవ ఇమ్మానియేల్, స్థానిక దైవజనులు మింటిపాల్ డేవిడ్ పాల్, జాన్, డానియల్, పాస్టర్ జోసెఫ్, పినకోట పరిసర ప్రాంతాల్లో ఉన్న పాస్టర్స్ పాల్గొన్నారు.

2024 కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి

గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం ముద్రించిన నూతన సంవత్సర (2024) కేలండర్‌ను మండలంలోని తారువ డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు చలుమూరి నాయుడుబాబు మంత్రిని ఘనంగా సన్మానించా. ఈనెల 24న జరగనున్న వన సమారాధన మహోత్సవానికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర్రెడ్డి సత్యనారాయణ, ద్వారపురెడ్డి కృష్ణ, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మడక ఈశ్వరరావు, డాక్టర్ రంధి రామునాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల సన్మానం

ప్రజాశక్తి -అచ్యుతాపురం

మండలంలోని హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి చదువులను, ఉపాధ్యాయులు చెప్పిన క్రమశిక్షణను గుర్తు చేసుకున్నారు. బివి రమణ, బీశెట్టి నాయుడు, కర్రి రమేష్, తదితర ఉపాధ్యాయులను సత్కరించారు. స్నేహితుడు శరగడము జగ్గారావు లక్ష్మి దంపతులను తోటి పూర్వపు విద్యార్థులు సత్కరించారు. విద్యార్థులందరూ ఒకరిని ఒకరు కౌగిలించుకొని అనురాగ ఆప్యాయతలతో పలకరించుకొని సహపంక్తి భోజనాలు చేశారు.

తారురోడ్డు కోసం ఎదురు చూపులు

- ఐదేళ్ల క్రితం శంకుస్థాపన
- మధ్యలో నిలిచిపోయిన పనులు
- ఇబ్బందులు పడుతున్న గొన్నవానిపాలెం గ్రామస్తులు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

ఏ ప్రభుత్వం వస్తే ఏమున్నది ప్రయోజనం.. పాలకుల మాటలు నీటి మూటలే అవుతున్నాయి. మండలంలోని గొన్నవానిపాలెం గ్రామస్తులకు కిలో మీటరు రోడ్డు కోసం దశాబ్దాలుగా ఎదురు చూపులే మిగిలాయి. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు ఎవరొచ్చినా రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తి కావడం లేదు. ఐదేళ్ల క్రితం నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినా నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదంటే ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు.



రక్షణ గోడ నిర్మించి మిగతా పనులు విడిచిపెట్టిన దృశ్యం

బుచ్చయ్యపేట మండలం పి.భీమవరం శివారు గొన్నవానిపాలెంలో 300 మంది 400 వరకు జనాభా నివసిస్తున్నారు. కశింకోట- బంగారుమెట్టు రోడ్డు నుండి గ్రామానికి సుమారు కిలోమీటర్ దూరం ఉంటుంది. గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018 డిసెంబర్ 4వ తేదీన నాటి చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్.రాజు తారురోడ్డు నిర్మాణానికి రూ.56 లక్షలు మంజూరు చేయించారు. 2018 డిసెంబర్ 18న శంకుస్థాపన చేసి రోడ్డు పనులు ప్రారంభించి, మట్టి పనులను పూర్తి చేశారు. ఈ లోగా 2019 సార్వత్రిక ఎన్నికల వచ్చాయి. ఆ ఎన్నికల్లో వైసిపి సర్కార్ గద్దనెక్కింది. అనంతరం ఏడాది కాలంలో రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించి, పలుచోట్ల మధములు, గ్రామానికి సమీపంలో ఎర్రి గెడ్డను ఆనుకొని రక్షణ గోడను నిర్మించారు. మిగతా పనులను నిలిపివేశారు. పనులు నిలిపివేసి మూడు సంవత్సరాలకు పైగా కాలం గడిచిన మిగతా పనులు చేపట్టలేదు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం పడినా రోడ్డంతా బురదమయంగా మారుతోంది. పెద్ద పెద్ద గోతులు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మళ్లీ ఎన్నికల సమీపిస్తున్నా రోడ్డు పనులు పూర్తి కాలేదు. దశాబ్దాల కాలం పాటు రోడ్డు కోసం ఎదురుచూపులు మిగులుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన వారు ప్రతిరోజూ ఉపాధి కోసం వివిధ పనుల నిమిత్తం వడ్డాది, చోడవరం తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. 50 నుండి 60 మంది వరకు పిల్లలు, వడ్డాది చోడవరం కళాశాలలకు, దిబిడి హైస్కూల్‌కు చదువు నిమిత్తం వెళు న్నారు. రోడ్డు సరిగా లేక వీరంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై, పనులు ప్రారంభించి ఐదేళ్ల గడిచినా ఇప్పటికీ పూర్తి చేయకపోవడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. ఇప్పటికైనా వారు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేసి తారు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు

తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి



ఏమాత్రం వర్షం కురిసినా గ్రామం నుండి వెళ్లడానికి, రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బురదతో కాలినడకన, సైకిళ్లు, బైకులపై వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం తారు రోడ్డును నిర్మాణం పూర్తి చేయాలి.

- పినపోలు తాతారావు, గొన్నవానిపాలెం



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న నిపుణులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- చోడవరం : యువ సేవ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో, శంకర్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని లక్కవరం జెడ్‌పి హైస్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మందిని ఆపరేషన్ నిమిత్తం విశాఖపట్నంలో ఉన్న శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్‌వి.రమణ, వైద్య సిబ్బంది, యువసేన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

కళా ఉత్సవ పోటీల్లో కాశీపురం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-దేవరాపల్లి : అమరావతిలో ఈనెల 14 15 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీల్లో కాశీపురం విద్యార్థి ప్రతిభ కనబర్చింది. సాంప్రదాయ ఆట బొమ్మల తయారీలో కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దాలి బోయిన వరలక్ష్మి తృతీయ స్థానం సాధించింది. రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ సంచాలకులు శ్రీనివాసరావు, విద్య పరిశోధనా మండలి సంచాలకులు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా వరలక్ష్మికి అవార్డు అందించారు. ఈ సందర్భంగా కాశీపురం గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, సిహెచ్ సూర్యనారాయణ కొటాన రాంబాబు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థిని వర్లలక్ష్మిని అభినందించారు.

ఉద్యోగ విరమణ చేసిన వారికి సన్మానం

ప్రజాశక్తి- కశింకోట : కశింకోటలో ఉద్యోగ విరమణ చేసిన వారికి ఉద్యోగ సంఘ భవనంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా పెన్షన్‌దారుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాము సూర్యనారాయణ, కె.కామేశ్వర, నంబా రమణ, కృష్ణవేణి, శ్రీనివాసరావు, గోపాలరావు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని మేడిచర్ల గ్రామంలో పురాతనమైన భూదేవి, నీళాదేవి సమేత శ్రీకేశవస్వామి వారి ఆలయంలో ఆదివారం నుంచి ధనుర్మాసం ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు తాత వెంకటరమణమూర్తి శర్మ మంత్రోచ్ఛరణల నడుమ సుప్రభాత సేవ, పల్లకి సేవ, నగర సంకీర్తన జరిగాయి. గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఈ కేశవస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అర్చకుల వెంకటరమణమూర్తి శర్మ తీర్థ ప్రసాదాలను అందించారు.

సకాలంలో లైవ్ సర్టిఫికెట్ చేయించుకోవాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

పింఛన్‌దారులు 2024 జనవరి 1 నుంచి 2024 ఫిబ్రవరి 29 లోగా లైవ్ సర్టిఫికెట్లు చేయించుకోవాలని జిల్లా ఖజానా అధికారి వివిఎల్ సుభాషిని తెలిపారు. జాతీయ పింఛన్‌దారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారుల సంఘం అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో నరసింగరావుపేట ఏపీటీఎఫ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న పింఛన్‌దారులు తమ లైవ్ సర్టిఫికెట్‌ను ఉప ఖజానా అధికారుల సహాయంతో ఇంటి వద్ద చేయించుకోవచ్చని చెప్పారు. సంఘ అధ్యక్షులు వడ్డాది జగన్నాథరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బిఎల్ఎన్ శర్మ, గౌరవ అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం, ఉప ఖజానా అధికారి సయ్యద్ సలీం, ఎస్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



పింఛనుదారులను సత్కరిస్తున్న ఖజానాధికారి సుభాషిణి

ల్యాండ్ పూలింగ్ పేరుతో

బలవంతంగా భూములు తీసుకుంటే సహించేది లేదు

- రైతులపై వుడా అధికారుల దౌర్జన్యం సరికాదు
- సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి

ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతులనుంచి బలవంతంగా భూములు తీసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో ల్యాండ్ పూలింగ్ నిర్వాసిత రైతులతో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంటా శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లి మండలం వేట జంగాలపాలెానికి చెందిన పిల్లా సత్యవతి, కోనా సింహాచలం భూముల్లో ఈనెల 16న (శనివారం) ఉడా ఇంజనీరింగ్ అధికారుల పేరుతో రైతుల భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని తెలిపారు. అధికారులను ప్రశ్నించిన మహిళలను ఓసే లంజా నిన్ను పోలీసులతో చితకొట్టించి ప్రొక్లైనర్‌తో తొక్కించి మొత్తం జీడి తోటలను తొలగిస్తానని నానా దుర్భాషలాడుతూ బెదిరించడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలపై నానా దుర్భాసులాడుతూ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన అధికారుల పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేటజంగాలపాలెంలో సుమారు 40 మంది రైతులు భూములు జోలికి వెళ్ళమని రెవెన్యూ అధికార్లు ఆ భూములను వదిలేయడం జరిగిందని గుర్తు చేశారు. నాలుగు సంవత్సరాలు తర్వాత ఇప్పుడు బలవంతంగా ఉడా అధికారులు జీడి మామిడి తోటలను తొలిగించే ప్రయత్నాలను రైతులు అడ్డుకోవడం జరిగిందన్నారు. బాధిత మహిళా రైతులు మాట్లాడుతూ హైకోర్టు ఎవరి భూములనూ బలవంతం తీసుకోవద్దని స్పష్టంగా తెలియజేసిందని, అయినా తమ భూమిలోకి దౌర్జన్యంగా వచ్చి మమ్మల్ని బెదిరించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ శంకర్రావు, బుగిడి నూకప్పారావు, బాధిత రైతులు బండి రాము, బండి పెద్ద అప్పారావు, బండి వరలక్ష్మి, పిల్లా సత్యవతి, భీముని నూకరాజు, గూన రమణ, తమ్మిన సత్తిబాబు, సింగిరెడ్డి వేంకటేశ్వర రావు, తమ్మిన వెంకట రమణ, రాజాన గోవింద, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలపై లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి-చోడవరం : వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రైవేటు డిగ్రీ కళాశాల సమస్యలు అధికమయ్యాయని, దీంతో కాలేజీలను నడపలేని పరిస్థితి ఏర్పడిందని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నాయకులు ఆదివారం యువగళం పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రమణాజీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నారా లోకేష్‌కు అందించారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించినట్లు రమణాజీ తెలిపారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్శిటీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ జయరామ్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల స్టేట్ ట్రెజరర్ చంద్రశేఖర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు, జూనియర్ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ దొరబాబు, ఆంధ్ర యూనిర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, ఫోర్‌యస్ నాయుడు, ఏపీడీసీఎంఎ ఎగ్జిక్యూట్ మెంబర్ బి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం క్రైట్స్ కాలేజ్ నుండి నాయుడు పాల్గొన్నారు.

టిడిపిలోకి తిమ్మరాజుపేట సర్పంచ్ దంపతులు

అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి బాపు నాయుడు దంపతులు టిడిపి చేరారు. ఈ మేరకు యువగళం పాదయాత్ర చేస్తున్న లోకేష్ వారికి టిడిపి కండువాలు వేసి పార్టీకి ఆహ్వానించారు. టిడిపి గెలుపునకు కృషి చేయాలని సర్పంచ్ దంపతులకు లోకేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జులు ప్రగడ నాగేశ్వరరావు, సుందరపు విజయ్ కుమార్, టిడిపి జిల్లా నాయకుడు కర్రి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.



లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన సర్పంచ్ దంపతులు



ఎఎస్‌పి విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

వికలాంగులను ఆదరించాలి

ప్రజాశక్తి- కశింకోట

కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో ఆదర్శ పాఠశాల వద్ద ఆదివారం వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి ఎఎస్‌పి విజయ్‌కుమార్ మాట్లాడుతూ వికలాంగులను అందరూ ఆదరించాలని, వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ కమిటీ అందజేసిన చేతి కర్రలను వికలాంగులకు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం అడిషనల్ పీడీ రోజారాణి, ఐఆర్‌డి జిల్లా కోఆర్డినేటర్ శకుంతల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధి వరహాలరావు, వికలాంగుల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఆదర్శ పాఠశాల కస్పాండెంట్లు దేవర చిరంజీవి, గొల్లవిల్లి నానాజీ, పాతాళ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధనల్లో మేటి ఆర్ఎఆర్ఎస్

రేపు కిసాన్ మేళా

ప్రజాశక్తి- అనకాపల్లి

సుమారు 110 సంవత్సరాల ఘన చరిత్ర గల అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం రైతులకు చెరకు, అపరాలు, నువ్వులు తదితర పంటలకు ఉపయోగపడే ఎన్నో పరిశోధనలు నిర్వహించి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. అనకాపల్లిలో 1913వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ పరిశోధనా స్థానం 103 ఎకరాల విస్తీర్ణంలో 77 ఎకరాలలో పంటల సాగు, అఖిలభారత పరిశోధన సమన్వయ పథకాల ద్వారా పరిశోధన చేపట్టడం జరుగుతోంది. పంట కోత అనంతర సాంకేతిక పరిజ్ఞానం, వివిధ రూపాలలో బెల్లం తయారీ, జీవ నియంత్రణపై పరిశోధనలు జరుగుతున్నాయి. జన్యు శాస్త్ర విభాగం ద్వారా 21 చెరకు రకాలను ఆర్ఎఆర్ఎస్ రూపొందించింది. ఎర్రకుళ్ళును, కాటుక తెగుళ్లను తట్టుకొని, హెక్టారుకు 130 టన్నుల దిగుబడినిచ్చే నీటిపారుదల ప్రాంతానికి అనువైన అరుంధతి (2012ఎ319) అనే రకాన్ని కేంద్ర ప్రభుత్వ పంట రకాల విడుదల కమిటీ ద్వారా 2023లో విడుదల చేయడం జరిగింది.

జీవన ఎరువుల తయారీ కేంద్రాలు

ప్రస్తుతం సేంద్రియ పద్ధతులలో చెరకు, వరి సాగుకు అవసరమైన ఘన, ద్రవ రూప జీవన ఎరువులను (అజటోబాక్టర్, రైజోబియం (నత్రజని స్థిరీకరించే జీవన ఎరువు), (భాస్వరాన్ని అందించే జీవన ఎరువు) (పొటాష్‌ను అందించే జీవన ఎరువు) తయారు చేసి రైతులకు అందచేయడం జరుగుతుంది. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా పొడి, ద్రవ రూప జీవన ఎరువుల తయారీ కేంద్రాలు స్థాపించి అతి తక్కువ ధరలో నత్రజని, భాస్వరం, పొటాషియం జీవన ఎరువులను అన్ని పంటలకు ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తున్నారు. రసాయనిక పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా పరాన్నజీవులైన ట్రైకోగ్రామాఖిలోనిస్ ద్వారా పురుగుల నివారించుటకు ట్రైకో కార్డులను పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేస్తున్నారు.

"ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్" ద్వారా మినీ రైస్ మిల్, మినీ పిండి మర, మినీ పప్పు మిల్లు, రాగి పొట్టు తీయు యంత్రం, మినీ ఆయిల్ మిల్లు, కోటింగ్ యంత్రంపై రైతులకు శిక్షణ ఇవ్వటం జరుగుతున్నది. ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రోసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్ ద్వారా రూ.137.33 లక్షల ఇంక్యుబేషన్ సెంటర్ ప్రస్తుతం నిర్మాణదశలో ఉన్నది.



బెల్లం విలువ ఆధారిత ఉత్పత్తులు



డాక్టర్ జగన్నాథరావు

ఆర్ఎఆర్ఎస్‌కు పలు అవార్డులు

ఆర్ఎఆర్ఎస్‌కు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు రావడంతో పాటు దేశంలోనే అత్యుత్తమ ఎఐసిఆర్పి సెంటరుగా గుర్తింపు లభించింది. 2019-20 సంవత్సరానికి మన రాష్ట్రంలో అత్యుత్తమ వ్యవసాయ పరిశోధన స్థానంగా, జాతీయ స్థాయిలో 2020-21 సంవత్సరానికి ఉత్తమ కేంద్రంగా అవార్డ్ రావడం జరిగింది. వ్యవసాయ విభాగం, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు, దత్తత గ్రామ పథకం, శిక్షణ సందర్శన, రైతు భరోసా కేంద్రాల వంటి కార్యక్రమాల ద్వారా రైతు కమతాలలో ఈ సాంకేతికతను నిరంతరం అందచేయడం జరుగుతుంది.

రేపు కిసాన్ మేళా

ఈ నెల 19న స్థానిక ఆర్ఎఆర్ఎస్‌లో కిసాన్ మేళా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా రైతులు పండించే నాణ్యమైన ఉత్పత్తులను కిసాన్ మేళాలో ప్రదర్శించడం జరుగుతుంది. ఈ మేళాలో ఉత్తమ ఉత్పత్తులకు బహుమతులను అందజేయడం, రైతులతో వ్యవసాయ శాస్త్రవేత్తల చర్చ గోష్టులు నిర్వహించడం, ద్వారా రైతుల్లో మరింత అవగాహనను పెంచుతున్నట్లు ఆర్ఎఆర్ఎస్ పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికే జగన్నాధరావు తెలిపారు.

యువగళం సభను విజయవంతం చేయాలి

-నేతలు, అభిమానులు తరలిరావాలి- టిడిపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బుద్ధా వెంకన్న

ప్రజాశక్తి -నక్కపల్లి: విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలేపల్లిలో ఈ నెల 20న జరగనున్న యువగళం ముగింపు ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయాలని టిడిపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పిలుపునిచ్చారు. నక్కపల్లిలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఆమె స్వగృహంలో ఆదివారం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బుద్ధా వెంకన్న, నియోజకవర్గ పరిశీలకులు బి.చంటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గం లో నాలుగు మండలాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ముగింపు సభకు తరలివెళ్లి సభను జయప్రదం చేయాలని కోరారు. లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయ వంతానికి పార్టీ శ్రేణులు ఎంతగానో కృషి చేశారని అనిత పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి గాను ప్రణాళికలు రూపొందించు కోవడంపై పార్టీ శ్రేణులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




నక్కపల్లిలో మాట్లాడుతున్న టిడిపి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బుద్దా వెంకన్న

జయప్రదం చేయాలి

టిడిపి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు

మాడుగుల: యువగళం ముగింపు సభకు పెద్ద ఎత్తున తెలుగుదేశం అభిమానులు, నేతలు తరలి రావాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పిలుపునిచ్చారు. మండలంలో జమ్మదేవిపేట గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాడుగుల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ, తెలుగుదేశం జనరల్ సెక్రెటరీ నారా లోకేష్ బాబు యువగలం పాదయాత్ర ముగింపు సభ 20న భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం లో పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. ముగింపు సభకి మాడుగుల నియోజకవర్గం నుంచి 5000 మంది తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, మాజీ సీడీసీ చైర్మన్ మజ్జి తాత బాబు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు లెక్కల కాసుబాబు, సర్పంచ్ సుంకరి సన్యాసి నాయుడు, ఎంపీటీసీ పైల ముత్యాల నాయుడు, మండల యూత్ అధ్యక్షులు వడ్డీ రాజకుమార్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరువడ ఈశ్వర్రావు, మాజీ సర్పంచ్ కోరుకొండ రాజుబాబు, మాజీ ఎంపీటీసీ చక్రవర్తి, బీమేష్, నారాయణరావు, కోన చంటి, నానాజీ, కొండలరావు, నారాయణ స్వామి పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదివారం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపాలిటీకి చెందిన చల్లా సతీష్‌కు రూ.2.50లక్షలు, భీమిరెడ్డి శారదకు రూ.18వేలు మొత్తం రూ.2.68లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సిఎం జగన్, ఎమ్మెల్యే గణేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంచకర్లను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబును నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఎంపికైన జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో నర్సీపట్నం నియోజకవర్గంకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియజేస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, నర్సీపట్నం నియోజకవర్గంలో నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రాబోయే మూడు నెలల కాలంలో మరింత కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. గ్రామ, బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్, నమ్మి రమణరాజు, నర్సీపట్నం రూరల్ నాయకులు చిరంజీవి, ఈశ్వరరావు పాల్గొన్నారు.



పంచకర్లను సత్కరిస్తున్న నేతలు



చేపడుతున్న నిర్మాణ పనులు

కొమరలో డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి -రావికమతం: మండలంలోని కొమర గ్రామంలో డ్రెయినేజీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్ల రవికుమార్ మాట్లాడుతూ. జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్టీ, బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక అవస్థలు పడుతున్న ప్రాంతాలలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని ఆయన తెలిపారు.



పరిశీలిస్తున్న కలెక్టర్

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-పాడేరు: ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముఖ్య మంత్రి భద్రతకు ఆటంకం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెలిపాడ్ నిర్మాణం, వేదిక వద్ద బారికేడ్ల ఏర్పాటు పనులు పరిశీలించారు. సంబంధిత అధికారు లకు తగు సూచనలు జారీ చేశారు. సమయం తక్కువగా ఉన్నందున పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు.

అంగన్‌వాడీలతో తహశీల్దార్ సమావేశం

ప్రజాశక్తి-గొలుగొండ: అంగన్వాడీలు సమ్మె విరమించాలని తహశీల్దార్ ఆనంద్ కోరారు. ఈ మేరకు అంగన్‌వాడీ నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, జీతం పెంపు విషయమై పై అధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరం నుండి 62 సంవత్సరంకు పెంచడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. అంగన్వాడీ టీచర్ రిటైర్మెంట్ తర్వాత ఇచ్చే రూ. 50000 ఒక లక్ష రూపాయలు పెంచడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. మినీ అంగన్వాడి సెంటర్‌ను మెయిన్ అంగన్వాడి గా మార్చడానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్పు చేయడం జరుగుతుందని ప్రభుత్వం తెలిపిందని చెప్పారు. ప్రతి అంగన్వాడి టీచర్కు ప్రమోషన్ పొందే వయసు 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ప్రతినెల సిడిపిఓ పెట్టిన మీటింగ్ కు హాజరైన వారికి టిఎ, డిఎ మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిసిందని తెలిపారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ ఆనంద్

ప్రతిఘటనతోనే దళిత హక్కుల సాధన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రతిఘటనా ఉద్యమాలతోనే దళిత, బహుజన హక్కులను సాధించగలమని పలు దళిత, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం హాల్‌లో దళిత విముక్తి 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా ఆదివారం ప్రతిఘటనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ ఐఎఎస్ అధికారి డాక్టర్ పిజె.సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలో కులమే అన్ని సమస్యలకు మూలంగా ఉందన్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కులవ్యవస్థను ధ్వంసం చేయాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు.

లీడర్ పత్రిక ఎడిటర్ వివి.రమణమూర్తి, దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ, దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు కల్యాణరావు తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం ర్యాలీ ప్రేమ సమాజం నుంచి ప్రారంభమై డాబా గార్డెన్స్ మీదుగా ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగింది.

మాజీ సైనికుల జాబ్ మేళా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్, మాజీ సైనికుల సంక్షేమ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఆదివారం విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ శాతవాహనలో మాజీ సైనికుల కోసం జాబ్ మేళాను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి పలు రాష్ట్రాలకు చెందిన వారు హాజరయ్యారు.

భారీగా ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి -అరకులోయ రూరల్: మండలంలోని పద్మావతీ గార్డెన్ సమీపాన చాక్లెట్ ఫ్యాక్టరీ రహదారిపై ఆదివారం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు, పాదచారులు గంటలపాటు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గిరిజన మ్యూజియం, పద్మావతి గార్డెన్ గేటును మూసి కార్మికులు సమ్మె బాట పట్టడంతో పర్యాటకులు వెనుతిరిగారు. దీంతో చాక్లెట్ ఫ్యాక్టరీ వద్ద భారీగా రద్దీ పెరిగింది. పార్కింగ్ స్థలం లేక పోవడంతో వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య నెలకొందని స్థానికులు తెలిపారు.

బోర్లు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -కొత్తకోట: టి.అర్జాపురం గ్రామంలో తాగునీటి కొరత తీర్చేందుకు చర్యలు చేపట్టినట్టు సర్పంచ్ ఎం.అర్జున, రావికమతం వైస్ ఎంపిపి ఎం.భవానిప్రసాద్ తెలిపారు. గ్రామంలో ఇంటింటి తాగునీటి పథకంలో భాగంగా ఆదివారం తాగునీటి బోరులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో తాగు నీటి సమస్య ను నివారించేందుకు జల జీవన్ పథకం ద్వారా ప్రభుత్వం సుమారు రూ. కోటి 80 లక్షల నిధులు మంజూరు చేయగా ఇప్పటికే స్థానిక భూలేకమ్మ గుడి సమీపంలో సుమారు లక్షా 50 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రక్షిత పథకం నిర్మాణం పూర్తయిందన్నారు. బోరు పనులు పూర్తయిన పిదప ఇంటింటి కొళాయి ద్వారా తాగు నీరు అందించే ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. స్థానిక రెల్లి వీధి సమీపంలో మరో రూ 7 లక్షల 50 వేలతో సోలార్ పథకంతో తాగు నీరు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పనులు ప్రారంబిస్తున్న సర్పంచ్, వైస్ ఎంపిపి



ప్రారంభిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు

ఉపమాక వెంకన్న ఆలయంలో

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి: ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవములు శనివారం అర్ధరాత్రి ప్రారంభమయ్యాయి.కొండపై మూల విరాట్ కు ముందుగా దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. అనంతరం వేణుగోపాల స్వామి సన్నిధిలో గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలోను ఉప్పాలయాలలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉత్సవంలో భాగంగా ఉపమాక గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం, తెలుగు పండిట్ గొట్టుముక్కల గాయత్రీ దేవిచే ప్రవచన కార్యక్రములను ప్రతిరోజు ఉదయం 9 నుండి 10:30 వరకు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు . గీతా జయంతి ఉత్సవాలలో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వింజమూరి సోమ సుందరశర్మ చే భగవద్గీత పారాయణ విశిష్టతలను ఉదయం పదిన్నర గంటల నుండి 11:30 వరకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంఘర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం సాయిగోపాలచార్యులు, నండూరి వెంకట రాజగోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రీజనల్ కో ఆర్డినేటర్

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం

ప్రజాశక్తి-మాడుగుల:రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభసాటిగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ నేచురల్ ఫామింగ్ రీజనల్ కోఆర్డినేటర్ హేమ సుందర్ అన్నారు. మండలంలో ముకుందపురం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రబీ డ్రైసోయింగ్ ఆర్డీఎస్ ప్రక్రియతో పొలంలో 8 నుండి పది రకాల విత్తనాలు వేయడం ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. బయోడైవర్సిటీ ద్వారా భూమి సారవంతంగా మారుతుందని ఆయన తెలిపారు. మొక్కలలో పురుగులు, తెగుళ్ల తట్టుకునే శక్తి పెరుగుతుందన్నారు. వాతావరణ పరిస్థితుల్లో ఒక పంట పోయిన ఇంకొక పంట వస్తూ లాభదాయకంగా ఉంటుందని సూచించారు. 20 సెంట్ల భూమిలో 30 రకాల కూరగాయల పంటలు వేసి 365 రోజులు కూరగాయలు పండించుకోవడంతో రైతుకు నెలకు 5000 ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి గండి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఏ నాగమణి, రామ గోవింద్, ఎంటి నాగేశ్వరరావు, ఐసిఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి -అనంతగిరి:గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి అంగన్వాడి కార్యకర్త మృతి చెందింది. మండలంలోని అనంతగిరి పంచాయతీ పరిధి బారోజోల గ్రామంలో అంగన్వాడి కార్యకర్త ఎం, కళావతి (50) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్.కోట ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించినప్పటికి పలితం లేక పోయిందని పేర్కొన్నారు.

జగన్ మావయ్యా..మా టీచర్ల జీతం పెంచరూ..

-అంగన్‌వాడీలకు మద్దతుగా చిన్నారుల వేడుకోలు - విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో కొనసాగుతున్న సమ్మె

అంగన్‌వాడీల సమ్మె ఆదివారానికి ఆరో రోజుకు చేరింది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో చిన్నారులు అంగన్‌వాడీల పోరాటానికి మద్దతుగా సమ్మె శిబిరాల్లో కూర్చున్నారు. తమ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల జీతాలు పెంచాలని వేడుకున్నారు.


ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నా శిబిరం వద్దకు చిన్నారులు తరలివచ్చి అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా కూర్చున్నారు. 'జగన్ మావయ్యా.. మా అంగన్‌వాడీ టీచరు, ఆయాల వేతనాలు పెంచవా' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. సెంటర్లు తెరిపించాలని వేడుకున్నారు. తొలుత శ్రామిక మహిళా సంఘం నాయకులు డి.శారద వర్ధంతి కార్యక్రమాన్ని సమ్మె శిబిరంలో నిర్వహించారు. ఆమె చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.మణి, అధ్యక్షులు వై.తులసి మాట్లాడారు. కనీస వేతనాలు, గ్రాట్యుటీ అమలు చేసే వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు. సమ్మెకు అన్ని తరగతుల ప్రజల నుంచీ పూర్తి మద్దతు దక్కుతోందని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టడం అన్యాయమన్నారు. సమ్మె శిబిరానికి టిడిపి దక్షిణ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, ఎఐటియుసి స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు రామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, నాయకులు కెవిపి.చంద్రమౌళి, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు, జి.పోలేశ్వరరావులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఆర్.శోభారాణి, పి.శ్యామలాదేవి, రామలక్ష్మి, పాపవేణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పెందుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆ పార్టీ జిల్లా నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం పెందుర్తిలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి, వారి పోరాటానికి సంఘీభావం తెలిపి, శిబిరంలో కూర్చున్నారు. డిసిసి ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు, పిసిసి జనరల్ సెక్రెటరీ జగత శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆడారి రమేష్ నాయుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ షఫీఉల్లా, పెందుర్తినేతలు విన్నకోట రాము, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మోజి లక్ష్మోజి, పెందుర్తి మండల అధ్యక్షుడు ముక్కు రాము నాయుడు, కిసాన్ సెల్ అధ్యక్షులు గండి సన్నిబాబు తదితరులు అంగన్వాడీలకు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.



కశింకోటలో ప్లకార్డులతో నిరసన చేపడుతున్న చిన్నారులు



పెందుర్తిలో...

కశింకోట:అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కసింకోటలో అంగన్వాడి సమ్మె దీక్షా శిబిరం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీలకు మద్దతుగా తల్లులు, పిల్లలు నిరసన కార్యక్రమం చేశారు. అంగన్వాడీ కేంద్రాలాను బలోపేతం చేయాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొంతిన భాగ్యం, రాయవరపు సాయిదేవి, నొట్ల లక్ష్మి, నొట్ల ముత్యాలు, తనూజ, పార్వతి పాల్గొన్నారు.

చోడవరం : అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ ఆదివారం మండలంలోని లక్కవరం గ్రామంలో చిన్నారులు, మహిళలు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాలాలు పగలు గొట్టడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది, బంగారు మెట్ట, లోపూడి, ఎల్‌బిపి అగ్రహారం తదితర గ్రామాల్లోని అంగన్వాడీల వద్ద గర్భిణులు, బాలింతలు, కిశోర్ బాలికలు, స్థానిక మహిళలు, చిన్నారులు ప్లకార్డులు పట్టుకొని అంగన్వాడీల ఆందోళనకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. తమ పిల్లలకు అంగన్వాడీలే వండి పెట్టాలని, వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పినపాత్రుని సాంబశివరావు, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చోడవరంలో...



వడ్డాదిలో నినాదాలు చేస్తున్న చిన్నారులు, తల్లులు

బుచ్చయ్యపేట : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని కొన్నెంపూడిలో పిల్లల తల్లిదండ్రులు, బాలింతలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షులు ఆది వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మండల కేంద్రం మునగపాకలో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. శిబిరాన్ని అంగన్వాడీ పిల్లల తల్లులు సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. ప్రభుత్వం వారి న్యాయపరమైన కోర్కెలు పరిష్కరించి అంగన్వాడీలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి, జయలక్ష్మి, అంజలి, హేమ, ఉమ, సరస్వతి, స్కూల్ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి ఘన నివాళి

పరవాడ :రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి అంగన్వాడీలు ఘనంగా నివాళు లర్పించారు. ఆదివారం సమ్మె శిబిరం వద్ద సాబ్జీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీల దీక్షలకు సంఘీభావం తెలిపి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై శుక్రవారం మృతి చెందినట్లు చెప్పారు. సాబ్జీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వారన్నారు. ఆయన ఆశయాలను సాధించడం ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, ఎం రమణి, జి అమ్మాజీ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి -కొత్తకోట: బియన్ రోడ్లు విస్తరణ పనులు వేగవంతం చేయాలని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సూచించారు. కొత్తకోట లో ఇటీవల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై ఆదివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో సుమారు 1300 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు వేస్తున్నట్టు చెప్పారు. స్థానిక పెద్దల విన్నపం మేరకు రోడ్డు మధ్య భాగం నుంచి అటు, ఇటుగా 30 అడుగులతో 60 అడుగులు మేర రోడ్డు విస్తరణ చేపడతామని తెలిపారు. కాంట్రాక్టర్, గ్రామ పెద్దలు మధ్య అవగాహనతో పనులు నిర్వహించాలని సూచించారు. ఇంత వరకు రోడ్డుకి ఇరుపక్కల ఉపాధి పొందుతున్న నాయి బ్రాహ్మణుల, పువ్వులు, కూరగాయల దుకాణాలు చెప్పులు కుట్టే కార్మికులు రోడ్డు విస్తరణతో నిరాశ్రయులయ్యారని, వారికీ మరో చోట వసతి కల్పించాలని స్థానిక వైసీపీ నాయకులు కోరగా ఎమ్మెల్యే స్పందించారు. గ్రామంలో మండల పరిషత్ ఆధీనంలో ఉన్న రెండు ఎకరముల 80 సెంట్ల స్థలంతో పాటు రవి థియేటర్ దగ్గర ఉన్న మరో 46 సెంట్లతో పాటు ఇప్పటికే పాడుబడిన షాపింగ్ కాంప్లెక్స్. ఇవన్నీ కలిపి పంచాయతీ ద్వారా తీర్మానం చేసి మండల పరిషత్, జిల్లా పరిషత్‌కు పంపే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవో విడుదల చేయించి స్థానిక పంచాయితీకి హక్కులు కలిగేలా చర్యలు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు నాబార్డ్ ద్వారా రెండు కోట్ల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు చేయించామన్నారు. నిధులు మంజూరు కాగానే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి నిరాశ్రయులైన వారికి అద్దెకి ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చిన ఆదాయంతో పంచాయతీ అవసరాలు తీరుతాయని ఎమ్మెల్యే వివరించారు. విస్తరణ పనులకు ఆటంకం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవరించాలని పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్య దేవ్, సర్పంచ్ కొన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవ, ఎంపిటిసి పూడి దేవ పలువురు నేతలు పాల్గొన్నారు.



పనులపై నేతలతో మాట్లాడుతున్న ధర్మశ్రీ